# సుజాత

లల్లాదేవి

అర్జున తమాల వనచూత వృక్షాలమీదుగా నీరెండ వరుచుకుంటోంది. ఉరువేలారణ్యంలో ఎక్కడ చూచినా శాఖోప శాఖలుగా విస్తరించిన మహావృక్షాలే కన్పిస్తున్నాయి.

ఒక వంక నైరంజరా నదీ జలాలు గలగల పారుతున్నాయి. రవి కాంతులు జలతరంగాల మీద తాకినంతనే తళిస్తున్నాయి.

ఆ అందచందాలకు అబ్బురపడిపోతూ ముందుకు పోతోంది సుజాత.




ఆమె ప్రక్కనే పూర్ణకూడ బరువుగా అడుగులు వేస్తోంది. పరిచారిక అయిన పూర్ణ ఒక పూర్ణ సువర్ణపాత్రను శిరసున ఉంచి తీసుకొస్తోంది.

దాని నిండా మధురమై చవులూరిస్తున్న పాయసం నిండి ఉంది. దాని బరువుకు పూర్ణ మెడలు కుంచించుకు పోతున్నాయి.

నైరంజరా నదీ జలాలమీదుగా తేలి వచ్చిన శీతల సమీరాలు ఆమెను రవంత ఓదార్చుతున్నాయి. అయినా ఆయాసపడి పోతోంది.

"అమ్మగారూ! ఆ సన్యాసి ఎవరో కాని ఈ బరువు నా నెత్తికి ఎత్తించాడు. బ్రతికి ఉంటే చాలుననిపిస్తోంది తల్లీ! ఇంక ఈ సువర్ణ భాండాన్ని మోయటం నా వల్లన అయేపని కాదు" అంటూ నిలచిన చోటునే కూలబడిపోయేందుకు సంసిద్ధురాలు అయింది పూర్ణ.

పరిచారిక అవస్థ గమనించిన సుజాతకు నవ్వాగలేదు. పద్మరాగ వర్ణాలను పొదుపుకున్న పల్లవాధరాలు అల్లనల్లన విచ్చుకున్నాయి.

పద్మరాగం పెదవుల మాటునించి వజ్రకాంతులు వెదజల్లుతున్న పలువరుస తళించింది. మందహాసం తాలూకు రుచిరమయిన కాంతులు ప్రక్కనున్న పూర్ణకే అసూయను కల్గించినాయి.

కంఠస్వరం నైరంజరా నదీ జలాలు గుండ్రాళ్ళపై ఎగసి పడుతున్న వేళ విన్పించే జలతరంగిణిలా వినదిస్తోంది. మాటలు మధురసాలయినాయి.

"పూర్ణా! దైవకార్యంలో అంతటి అలసత్వం పనికిరాదు. నా తండ్రి మాగధేయుల ప్రతినిధికదా! వారికి పరిణయకునివంటి వారు.

ధర్మ మహాత్మృడు!!

వారిచ్చిన ఆజ్ఞ తనయగా కాకున్నా తప్పక శిరసువంచిఅనుసరించాలి. అయినా ఈ తూర్పుదేశాల వారింటి ఆడపడుచులకు ఇటువంటి యాత్రలు సాంప్రదాయికంగా వస్తూనే వున్నాయి.

కన్యకామణులు మంచివారయిన భర్తను కోరుకుంటారు. ధీరుడు, ఉదాత్తుడు యోగ్యుడు అయిన పురుషుడు తనవాడు




కావాలని వృక్షాలను ఆశ్రయించి ఉండే యక్షులను పూజించి వరాలు పొందుతారు.

ఇది మన దేశాల కన్యలకు సాంప్రదాయికంగా వొస్తున్న విశ్వాసం.

మొన్నటికి మొన్న ఏమి జరిగిందో నీవు చూచినావుకదా! ఒక సన్యాసి నా తండ్రి దగ్గరకు వచ్చి పూజలందుకున్నాడు. తనూభవ అయిన నా గురించి, నా భవితవ్యం గురించి కలలు కంటున్న నా తండ్రికి ఆనందమయింది.

ఆ పూటకు అతిధిగా వచ్చిన సన్యాసికి నాచేత సపర్యలు చేయించినారు. ఆతడు నాపై అనుగ్రహించినాడు. "నైరంజరా నదీ తీరాన సాలవనాలు ఉరువేలారణ్యానికే అందాన్ని తెచ్చిపెట్టినాయి ఆ దాపుల ఉన్న శమీవృక్షం మీద యక్షులు ఆవాసముంటున్నారు. అచట అలికి రంగవల్లులు అల్లి, పాయసాన్ని నివేదనగా సమర్పించుకో! యక్షుల అనుగ్రహం నీకు లభిస్తుంది. ఉత్తముడయిన పురుషుడు నీ బ్రతుకులో భాగస్వామి అవుతాడు"ని ఆశీర్వదించినా డతడు. అందుకు కదా బయలుదేరినాము.

మార్గ మధ్యంలో నీవు అలసత్వాన్ని పొందినదికాక ఆ సన్యాసివట్ల అనరాని మాటలంటున్నావు. పాయసం నింపిన సువర్ణపాత్ర నీకు భారమనిపిస్తే నాకివ్వు. ఆ భారాన్ని నేను వహిస్తాను" అన్నది సుజాత.

ఆ మాటలు విన్న తరువాత పరిచారిక అయిన పూర్ణ రవంత కలవరపాటున పడిపోయింది. పశ్చాత్తాపంతో భయంతో ఆమె కృంగిపోయింది

"క్షమించండి అమ్మాయిగారూ! విశ్వాసాల సంగతి అలా ఉంచి యజమానులు అప్పగించిన కార్యభారాన్ని నిర్వహించుటయే కదా నా కర్తవ్యం. ఇంక ఈ అలసత్వానికి స్వస్తి పలుకుతాను. అయాసాన్ని అలక్ష్యంచేసి మిమ్ములను అనుసరిస్తాను" అంటూ ఉత్సాహంతో సంసిద్ధురాలయింది పూర్ణ.

ముందు సాలవనం దాపుల వున్న శమీ వృక్షాన్ని వారు అన్వేషించాలి. ఆ పనిలో రవంత అయాసమే అయింది. చివరకు దాని ఉనికిని వారు గుర్తించారు.

"అదుగో అమ్మగారూ శమీ వృక్షం. యక్షులు ఆవాసముంటున్న శమీ వృక్షం అదే అయివుండాలి" అన్నది పూర్ణ ఉత్సాహంతో.

తన అన్వేషణ సఫలమయినందుకు సుజాత మనసు సంతోష తరంగిణి అయింది.

వారిరువురూ శమీ వృక్షందాపులకు చేరిపోయినారు. దానిపైని ఆవాసముంటున్న యక్షులు కన్పిస్తారని చూచింది పూర్ణ.

వృక్షంపైని కొమ్మలు రెమ్మలు పత్రాలు మాత్రమే కనిపించినాయి. యక్షులు కన్పించలేదు. మళ్ళీ ఆ పరిచారికలో కొంచెతనం తొంగిచూచింది.

"అమ్మగారూ! ఆ సన్యాసి చెప్పిన ప్రకారం గుర్తులను బట్టి చూస్తే యక్షులు ఆవాసముంటున్న శమివృక్షం ఇదే! కాని ఇక్కడ చూస్తే శమీవృక్షమేకాని యక్షులు ఆవాసముంటున్న జాడ కన్పించటంలేదు.

అదిగో ఆ పైని చూడండి కొమ్మలకు రెమ్మలున్నాయి. రెమ్మలకు శమీ పత్రాలున్నాయి. పత్రాల మధ్యనించి మార్తాండుని కిరణాలు తరళిస్తున్నాయి.

కాని యక్షులు ఎక్కడున్నారో ఎంత వెదికినా కన్పించటల్లేదు. లేని యక్షులు ఉన్నపాయసాన్ని తిని వరాలిస్తారన్నది కలగా అన్పిస్తోంది" అన్నది పూర్ణ. ఆ మాటలకు ఎంతగానో నొచ్చుకుంది సుజాత కనులు విశాలంచేసి పూర్ణవంక చూచింది.

ఆమె చూపుల వెనుక చురకత్తులు దాగున్నాయి. ముఖం విచ్చినమందారంలాగ అయిపోయింది. పరిహాస ప్రాయమయిన పూర్ణ మాటలు ముల్లు వలె గ్రుచ్చుకున్నాయి. మనసులో కలత అయింది.

"చాలించవే నీ పరిహాసం! ఆ చెప్పిన వారు ఎంతటి మహనీయులో నీకు తెలియదు. ముందు నీ మాటలు చాలించి నాతో బయలుదేరు. నైరంజరానదిలో స్నానం చేసి రావాలి" అన్నది సుజాత.

పరిచారిక పూర్ణకయితే ఆ శమీవృక్షం మీద యక్షులు కన్పిస్తారని రవంతఅయినా నమ్మకం కలగలేదు. అయినా యజమానురాలు ఇచ్చిన ఆజ్ఞ పాటించాలి కనుక ఆమెతోపాటు బయలుదేరింది.

నదీజలాల్లో జలక మాడింది సుజాత. శరీరంతోపాటు మనోగతమయిన మాలిన్యాలన్నింటినీ కడిగివేసుకుంది. అంతర్యాన్ని భక్తిభావంతో పరిశుద్ధమయిన ఆలోచనతో నింపుకుంది.

ఇప్పటి ఆమె మనస్థితి పవిత్ర గంగా తరంగిణిలా అయింది. పవిత్ర భావాలు పరిపూర్ణమయిన విశ్వాసాలు సింధూజలాలవలె జాలువారుతున్నాయి. నిర్మలమయిన అంతర్య సప్తసింధువులు సంగమించినట్లుగా అయింది.

కనులు ఇంద్రనీలాలవలె తరళించినాయి. శుభ్రవస్త్రాలను ధరించి ఒడ్డుకు చేరుకున్నదామె. ఇంక పాయసం నింపిన సువర్ణ పాత్రను తానే స్వయంగా శిరసున

# జోలపాట

ఏడువకు ఏడువకు వెర్రినాగన్న
ఏడిస్తె నీ కళ్ళ నీలాలు కారు
చురుకు కెంపులు కావు
చంద్ర నిప్పులు కావు
ఏడిస్తె నీ కళ్ళ నీలాలె కారు.

కనుమూసి కలలందు తేలిపోబోకు
నీ యేడుపే విశ్వగానమనుకోకు
ధీరులందర చూచి దోమలనబోకు
దోమలవియెల్ల యేన్గులై తరుము!
పిడుగు చిన్నది కాదె భేదించుకొండ
చిన్న మిర్యమునందు చెడునె కారంబు
జోకు విసిరిన మరి బాకులా తగులు
ఘన కపాలమునందు బాంబులా ప్రేలు
ఏడువకు ఏడువకు వెర్రి నాగన్న!

భ్రష్ట హాస్యమనుచు భావింపకన్న
నిజమెపుడు దహియించు నిప్పువలె గనుక
కనుదెరిచి పరికించు వాస్తవమ్ముల జాడ
మేలుకో మాయన్న పాడుకో కవనాలు!
నోటి తీటకు లేదు కవమను పేరు
యేన్గులే దోమలై విలపించు తుదకు
యేడ్పు కొండలమీద వేంకట రమణ!



యేడువకు యేడువకు వెర్రి నాగన్న
యేడిస్తె నీ కళ్ళ నీలాలె కారు
పాలైన కారవే బంగారు కండ్లు!

—విరసవ కవులు

ఉంచుకుని నడువ సాగింది. ఆమెను పలకరించాలంటే భయపడిన పూర్ణ విర్లిప్తురాలయి వెనుక నడుస్తోంది.

అల్లంత దూరంలో రసాలవనం దాపల శమీవృక్షం కన్పిస్తోంది. అక్కడకు చేరిపోయిన తరువాత కన్పించే దృశ్యాలను ఊహిస్తోంది పూర్ణ.

మరి రెండడుగులు వేసారు. వారి ప్రయాణానికి అవరోధమయింది. ముందుకు పడుతున్న అడుగును ఆపి ప్రక్కకు చూచింది సుజాత.

ఒక రసాల వృక్షచ్ఛాయలో శిధిల మానవ శరీరం ఒకటి కన్పిస్తోంది.

"ఎవరే యితడు?" ఆశ్చర్యంగా అడిగింది సుజాత.

"ఎవరో నమ్మా! స్పృహ కోల్పోయినట్లున్నాడు. ఆ శరీరస్థితి చూడరాదా? కొన్ని సంవత్సరాలుగా నిద్రాహారాలను వర్జించినాడని పిస్తోంది" అని బదులిచ్చింది పూర్ణ. "ఆతనిది శిధిల శరీరమయినా రోగగ్రస్తుడులా అన్పించబల్లేదు సంస్కారమె.గవిశిరోజాలతో చాకిరిబాకిరిగాకన్పిస్తున్నా భిక్షుకుడు అన్పించుటల్లేదు. అతనివంక చూస్తుంటే అడుగుముందుకు పడబల్లేదు" అన్నది సుజాత. ఆమె హృదయం జాలితో నిండిపోయింది. పూర్ణ కనులు అప్పగించి చూడసాగింది.

సుజాత జీర్ణవస్త్రాలతో ఉన్న ఆతని వంక నడిచింది. పవిత్ర భారంగా శిరసున ఉంచుకున్న పాయస పాత్రను ప్రక్కన ఉంచి స్పృహ కోల్పోయిన ఆ మానవ ప్రాణికి సపర్యలు చేయటం ప్రారంభించింది.

పూర్ణ పరుగు పరుగున వెళ్ళి నదీ జలాలను తీసుకు వచ్చింది. సపర్యలు చేసి దాహశాంతి జరిపించిన తరువాత అతడు రవంత స్వస్థుడయినాడు.

అల్లనల్లన రెప్పలు విప్పినాడు.

అతనివి సువిశాల సుందరతర నయనాలు! చక్రవర్తులను తలపించే చూపులతనివి. నుదురు సరస్వతిని సత్కరించాలని అమరించిన పీఠికలా విశాలంగా ఉంది. ఎగుబుజాలు. ఎందెందు చూచినా అన్నీ రాజ లక్షణాలే కనపడుతున్నాయి.

"తెరువరీ! నీ వెవరవయ్యా! దిక్కుమాలిన చోటు చిక్కున పడినావు?" అని అడిగింది సుజాత.

"తల్లీ! నేను శాక్యసింహుడను. నా పేరు గౌతముడు. నా తండ్రి శుద్ధోదన మహారాజు. కపిలవస్తు నా నగరం. నాకన్న తల్లి మాయాదేవి. పెంచిన తల్లి ప్రజాపతి గౌతమి. రాహులమాత నా అర్ధాంగి" అన్నాడతడు. విం..న్న సుజాత విభ్రాంత అయిపోయింది. పూర్ణ పాతిన మేకులా బిగుసుకు పోయింది.

నిరాహారుడే అయినప్పటికి ఆతని కంఠస్వరం మేఘ మృదంగ నాదాలను వినదిస్తోంది.

"రాజా! నీకీదురవస్థ ఏమిటయ్యా! రాహుల మాతయిన యశోధర నుదుటవ్రా




తను మార్చేయాలని నీ అభిప్రాయమా? మరికొంతసేపు నీవు నా కంట పడకుంటే ఏమిజరిగి వుండేదో ఒక్కసారి ఊహించుకో" అన్నది సుజాత. అదిదుఃఖమూ మందలింపూ సమ్మిశ్రితమయిన స్వరం!

గౌతముడు శారీరక శక్తులను సమీకరించుకుని లేచి కూర్చున్నాడు.

"తల్లీ! నా తనువు విడిచిపోకుండా ప్రాణాలను కాపాడినందులకు శతానేక వందనాలు. నాకు పునర్జన్మ నిచ్చినందుకు నిన్ను దేవతగాభావించి శిరసువంచి ప్రణమిల్లుతున్నాను.

ఆనాడు తన కుక్షి కుహరంలో నాకు ఆశ్రయమిచ్చి పెంచినమాయాదేవి నా కన్నతల్లి. ఏడుదినాలపసిగుడ్డుగా ఉన్నప్పుడు కన్నతల్లి కన్నుమూస్తే. తన ఒడి నా ఉయ్యాలగా అమర్చిన ప్రజాపతిగౌతమి పవిత్రమూర్తి నా పెంచిన తల్లి. మరల ఈనాడునాకు పునర్జన్మప్రసాదించిన నీవు కూడ నాకు మాతృమూర్తివి!

అమ్మా! నీ వెవరు?" అని మధుర స్వరాన ప్రశ్నించినాడు గౌతముడు. ఆ మాటల మాధుర్యానికి, మమతాపూర్ణమయిన వాగ్ధోరికి కదలిపోయింది సుజాత.

'ఈతడెంత మహనీయుడో!' అనుకుందామె.

"రాజా! నేను ఒక సేనానాయకుని కన్నబిడ్డను. నీలాగే కన్నువిప్పిననాడు కన్నతల్లి కోల్పడిన నిర్భాగ్యురాలను. నా తండ్రి యుద్ధ సమయాలలో మాగధాంబిలకు చమూపతిగా ఉద్యమిస్తారు.

శాంతి సమయాలలో ఈ ప్రాంతాలలో మగధమహపతులకుప్రతినిధిగాఉంటారు. కన్నెచెర విడిపించుకునే పున్నెం సంపాదించుకోవాలని ఒక వ్రతం ప్రారంభించినాను, ఒక సన్యాసి ఆ వ్రతానికి ఉద్యాపన సూచించినాడు. ఈ దాపుల ఉండే శమీవృక్షం మీది యక్షులను అలరించి వరమడిగి తెచ్చుకోమన్నాడు.

ఇంత త్వరగా నా పని పూర్తి అవుతుందని అనుకోలేదు" అన్నది సుజాత. పూర్ణ నిర్విణ్ణురాలయింది.

వెర్రి తల్లీ! కన్నెచెర వాదిలించుకునేందుకు నీవు ప్రారంభించిన వ్రతానికి ఉద్యాపన పూర్తి కానిచ్చుకో! యక్షుల అనుగ్రహాన్ని సంపాదించు. యోగ్యుడయిన భర్త నీకు లభించాలని మనఃపూర్వకంగా కోరుకుంటున్నాను. ఒకవేళ నేను అర్థించిన సిద్ధి నాకు లభించి సిద్ధార్థుడను కాగలిగిన నీ పేరు ఈ తనువు ఉన్నంత కాలం జ్ఞాపకం పెట్టుకుంటాను" అన్నాడు శాక్యసింహుడు.

కాని సుజాత ఆ చోటు విడిచివెళ్ళలేదు. ఆమెనేత్రాల్లు అశ్రు పూర్ణకుంభాల వలె అయినాయి.

మనో వటలం బాధా పరితప్తమయి చిరిగిపోయింది. ఆతని పాదాలనుతాకి కళ్ళకు అదు మంది సుజాత.

"శాక్యసింహా! నేను నిన్ను వదలివెళ్ళిపోతే ఈ సూర్యాస్తమయం జరిగేవరకయినా నీవు జీవించలేవు. ఈ సువర్ణపాత్రలోపాయసముంది. అది స్వీకరించి అసువులు నిల్పుకో!" అని ప్రాధేయపడిందామె.

గౌతముడు అందుకు నిరాకరించినాడు.

"తల్లీ! నీలాగే నేనూ వ్రతమారంభించినాను. ఇప్పటికి ఆరు సంవత్సరాలు పూర్తి అయినాయి. నిరాహారంగా ఈ శరీరాన్ని శుష్కింపచేస్తే అహంకారంనశించి జ్ఞానోదయమవుతుందని వ్రత మారంభించాను.

ఇప్పుడు పాయసాన్ని స్వీకరిస్తే అది వ్రత భంగమేకదా! ప్రాణదాతవు కనుక ప్రణమిల్లుతున్నాను. నన్ను ప్రలోభపెట్టి వ్రతభంగంచేయకు.నీ దారిన నీవు పో!" అన్నాడుగౌతముడు స్థిరమయిన స్వరంతో

ఆ మాటలకు ఎంతో ఖేదపడింది సుజాత.

"ఇందుకోసమా నీవు సంపదలన్నింటినీ వాదులుకుని వచ్చావు.

రాజా!నీవు త్యాగివి. మహనీయుడవు. మనుషులకు అసాధ్యమయిన వ్రతాన్ని ఆచరించావు.

నీకు చెప్పగలిగినదాననుకాను.

అయినా మనసు నిలువరించుకోలేక మాట్లాడుతున్నాను.

శరీర మాద్యంఖలు ధర్మ సాధన అన్నారు కదా ఆర్యులు.

ఈ శరీరంప్రాణరహితమయినవెనుక మానవుడు సాధించగలిగిన దేమున్నది? మనసూ, అంతర్యామా, ఆత్మ అన్నీ ఈ శరీరాన్ని ఆశ్రయించుకుని ఉంటాయి కదా! శరీరాన్ని దాని ధర్మాలను అలక్ష్యం చేసిననాడు అది శిథిలమవుతుంది, జ్ఞానోదయమయినా అది ఆచరించేందుకు నీవు వుండవు. ఇతరులకు చెప్పేందుకు నీమాట ఉండవు. అవి లేనినాడు జ్ఞానమనేది ప్రయోజనం లేనిది అవుతుంది. అందువించి శరీరధర్మాలను విడనాడినవారి జ్ఞాన సంపదవృధా!

నీకు ఏదయినా తెలియాలి అంటే నీవు వుండాలి. తెలిసిన జ్ఞానసంపదను

పంచి యివ్వాలన్నా నువ్వు వుండాలి. మనిషి సజీవంగా ఉండాలి అంటే ఆహారాన్ని స్వీకరించాలి అన్నది భౌతిక ధర్మం కదా!

ఆ ధర్మాన్ని విస్మరించినావు నీవు.

బ్రతుకు అగాధాలు తెలియని అబలను నేను. ఆలోచనల అంతు తెలియని ఆడపిల్లను. ఇలా వాచాలిని అయి అధికంగా మాట్లాడినందుకు నన్ను క్షమించు. లేదా ఏదయినా శిక్ష విధించండి. సంతోషంగా భరిస్తాను.

కాని నేనిచ్చే పాయసాన్ని తృణీకరించకండి" అన్నదామె. గౌతముడు శిరసు వంచి ఆలోచనా మగ్నుడయినాడు.

"శరీర మాద్యంఖలు ధర్మసాధనమ్" అంటున్న ఆమె మాటలు అతని అంతర్యాన్ని తాకినాయి.

ఆరు సంవత్సరాల సుదీర్ఘ అరణ్యవాసం! విసుగెత్తిన సహచరులు అయిదుగురు కాశికి పారిపోవటం! శరీరం శుష్కించి నిర్జీతమయేందుకు సంసిద్ధం కావటం! అన్నీ వరుసగా జ్ఞాపకం వచ్చినాయి.




అవును ఈ వేళ ఈ ముగ్ధ చూచి ఉండకపోతే ప్రాణాలు ప్రకృతిగా పరిణమించేవి. శరీరం చైతన్య రహితమయిన వెనుక జ్ఞానోదయం ఎవరికి కలుగుతుంది? శరీరం లేకుండా సంబుద్ధుడు కావటం ఎలా? ఎలా??" అని ఆలోచించినాడు గౌతముడు.

అతని పెదవులు అరవిచ్చుకున్నాయి. దరహాస రోచిస్సులు ముఖమంతా క్రమ్ముకున్నాయి. సువిశాల సుందర నయనాలు కాంతి పూర్ణాలయినాయి.

మనోగతమయిన సంశయ పూర్ణమయిన దుఃఖభారం రవంతగా ఉపశమించినట్లు అయింది.

"తల్లీ! ఈ గౌతముడు సంబుద్ధుడయి ఈ భరత వర్షానికి ఇవ్వ కలిగినదిఏమయినా ఉంటే; అందుకు తూలికవు నీవే నన్న సత్యాన్ని చరిత్ర గుర్తించకపోదు.

గౌతముడు బుద్ధుడయితే ఆ చరిత్రలో సుజాత సువర్ణ అధ్యాయమై మిగిలిపోతుంది. అంటూ అంజిలి సంఘటించి ముందుకు చాచినాడు గౌతముడు.

సుజాత మనసు ఆనంద కేదారమయింది. ఆమె ఆంతర్యం జలసింధువులా వుత్తుంగ తరంగిణి అయింది.

"రాజా! నీవే నాకు ప్రత్యక్షమయిన యక్షుడవు. ఈ సువర్ణ పాత్రలోని పాయసాన్ని నీవు చాచిన అంజలిలో సమర్పించుకుని ధన్యురాలను అవుతున్నాను. నా వ్రతానికి ఉద్యాపన అపురూపమయినది. దారిద్రాత్మకమయినది అని భావించుకుంటున్నాను" అంటూ చాచిన గౌతముని అంజలిలో పాయసాన్ని నింపిందిసుజాత.

పాయసాన్ని త్రాగి నిరశన వ్రతాన్ని విరమించినాడు గౌతముడు. సంతృప్తుడయినాడు.

తృప్తితో నిండిన ఆతనిముఖముద్రను చూచి పులకించిపోయింది సుజాత.

